01ATP19FF_01ATP19FF.qxd 19-01-2023 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 20 జనవరి 2023 పేజీలు : 04

అనంతలో నూతన బ్రిడ్జి మార్చి ఆఖరులోగా పూర్తి

- భూ సేకరణకు నిధుల సమస్య వల్లే జాప్యం
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1500 కోట్లతో కొత్తగా ఎన్‌హెచ్ రోడ్డు పనులు
- డి.మధుసూధన్ రావు వెల్లడి

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో క్లాక్ టవర్ సమీపంలో జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అధునాథన బ్రిడ్జిని మార్చి ఆఖరులోగా పూర్తి చేయనున్నట్లు జాతీయ రహదారుల శాఖ అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.మధుసూధన్‌రావు వెల్లడించారు. బ్రిడ్జి పనులు, జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఆయన వెల్లడించారు. భూ సేకరణకు నిధుల సమస్య వల్లే అక్కడక్కడ రోడ్డు వెడల్పు కార్యక్రమాలకు జాప్యం జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.మధుసూధన్‌రావు మాట్లాడుతూ. అనంతపురం నగరంలో బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు 9.2 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారిని, బ్రిడ్జిలను నిర్మించేందుకు 313 కోట్లతో టెండర్లు పిలిచామని, ఇందులో 198 కోట్లకు సివిల్ పనులకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ రహదారి పనులు ప్రారంభించినప్పటి నుంచి చురుగ్గా నిర్మాణం పనులు సాగుతున్నాయన్నారు. మార్చి ఆఖరు లోగా నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లాక్ టవర్ వద్ద రైల్వే ట్రాక్‌పై నిర్మించే బ్రిడ్జిని అధునథన సౌకర్యాలతో నిర్మిస్తున్నామన్నారు. బ్రిడ్జి కింద రైల్వే ట్రాక్‌కు అటు ఇటు రెండు వైపులా అండర్ పాస్ కూడా నిర్మిస్తున్నామన్నారు. చిన్న వాహనాలు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అండర్ పాస్‌లో లారీలు, బస్సులు లాంటి పెద్ద వాహనాలు వెళ్లడానికి అవకాశం లేదన్నారు. క్లాక్ టవర్ బ్రిడ్జికి అటు, ఇటు రెండు వైపులా 9 మీటర్ల వెడల్పు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా భవనాలు, దుకాణా సముదాయాలు తొలగించడం జరుగుతుందన్నారు. క్లాక్ టవర్ బ్రిడ్జి తోపాటు సప్తగిరి సర్కిల్, సూర్యనగర్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందు కోసం నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన భూ సేకరణ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. నిబంధనలప్రకారం 1.2ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉందని అయితే భూ సేకరణకు నిధుల సమస్య ఉన్నందున 1.2 ఎకరాల బదులు 0.45 ఎకరాల భూమిని సేకరించాలని, అందుకు అవసరమైన 28 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. రోడ్డు నిర్మాణం పనుల్లో నిబంధనల ప్రకారమే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడా రాజీ పడలేదని ఆయన వెల్లడించారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ రోడ్డు వెడల్పు పనులు బ్రిడ్జి పనులు పూర్తి అయితే నగర ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

జాతీయ రహదారుల శాఖ అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.మధుసూధన్‌రావు

1500 కోట్లతో ఆరు కొత్త రహదారులు :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల ఖర్చుతో 15 ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. కొత్తగా 1500 కోట్ల రూపాయల ఖర్చుతో 5 ఎన్‌హెచ్ రోడ్డు పనులు, ఒక బ్రిడ్జి మంజూరు అయిందని ఇందులో అగ్రిమెంట్ చేసుకునే స్థాయిలో పనులు ఉన్నాయన్నారు. ఈ ఆరు కొత్త పనులను త్వరలో చేపడుతామన్నారు. జాతీయ రహదారుల శాఖ కింద కొత్త పనుల వివరాలు పరిశీలిస్తే ఎన్‌హెచ్42 కింద బత్తలపల్లి నుంచి ముదిగుబ్బ వరకు రెండు వరుసలు ఉన్న రోడ్డును నాలుగు వరసల రోడ్డుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్‌హెచ్ 342 కింద ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి వరకు 0/0 కిలోమీటర్ వద్ద నుంచి 32/0 కిలోమటర్ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 10 మీటర్లు వెడల్పుతో విస్తరిస్తామన్నారు. అదే విధంగా పుట్టపర్తి నుంచి కోడూరు వరకు 46 కిలోమీటర్ల చొప్పున జాతీయ రహదారిని 32/0 నుంచి 78/0 కిలోమీటర్ వరకు రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా అధునాథనంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్‌హెచ్ 716జి కింద జాతీయ రహదారిని ఇ.కొత్త పల్లి నుంచి గోరంట్ల వరకు రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా అభివృద్ధి చేస్తామన్నారు. అదే విధంగా ఎన్‌హెచ్716 జి కింద జాతీయ రహదారిని గోరంట్ల నుంచి హిందూ పురం వరకు రెండు వరుసల నుంచి నాలుగు వరుసల వెడల్పుతో విస్తరిస్తాన్నారు. అలాగే కదిరి ప్రాంతంలోని పుటాగుల్ల వద్ద ఎన్‌హెచ్42 కింద 86/100 కిలోమీటర్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తామని, జాతీయ రహదారుల శాఖ అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.మధుసూధన్‌రావు వెల్లడించారు.

వేమన పద్యాలు చిరస్మరణీయం

- వేమన శిలా విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి రోజా -వేమన జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించిన రోజా

వేమన శిలా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రోజా

కదిరి / గాండ్లపెంట, జనవరి 19, ప్రభాతవార్త:

సమాజంలోని రుగ్మతలన్నింటిని తన పద్య రూపంలో పారద్రోలిన మహా కవి యోగి వేమన అని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ఆర్‌కే రోజా పేర్కొన్నారు. మండల పరిధిలోని కటారుపల్లి గ్రామంలో గురువారం ఏపి టూరిజమ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగివేమన వేమన జయంతి ఉత్సవాలకు టూరిజం శాఖ మంత్రి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రోజాకు పలువురు వైసిపి నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. మొదటగా మంత్రి వేమన ఆలయం ముందు ఏర్పాటుచేసిన వేమన శిలా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడే ఉన్న వేమన సమాధిని మంత్రి దర్శించుకున్నారు. అలాగే ఆలయ గోడలపై రాసిన వేమన పద్యాలను క్షుణ్ణంగా చదువుకున్నారు. అనంతరం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ఆవణంలో యోగివేమన జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన గావించి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర ్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాల ప్రభుత్వం అధికారికంగా యోగివేమన జయంతి ఉత్సవాలునిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేమన ఒక మహాకవి అని, ఒక గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. ముఖ్యంగా 17 శతాబ్దంలోనే వేమన సమాజంలోని కుళ్ళును, కతంత్రాలను తన పద్య రూపంలో వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచిన మహాకవి అని మంత్రి తెలియజేశారు. అంతేకాకుండా వేమన పద్యాలు నాటికి నేటికి ప్రజలలో చిరస్మరణీయంగా నిలిచాయని కొనియాడారు. వేమన పద్యాలు తెలియనివారు ఎవరూ ఉండరని తెలిపారు. అలాగే వేమన పద్యాలను మంత్రి రోజా సభలో పాడి వివరించారు. వేమన ఆ రోజుల్లో పాడిన అప్పుడెప్పుడు పలుకు ఆడంబరం గాను , సజ్జనండి పలుకు చల్లగాను, కంచు మ్రోగునట్లు కనకం మ్రోగునా విశ్వదాభిరామ వినరవేమా అంటూ పద్యం పాడారు. ఈ పద్యంలోని భావాలన్నీ ప్రజలకు చక్కగా వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సజ్జనుతోనూ, కనకంబుతోనూ అభివర ్ణించారు. యోగివేమన చరిత్రను దశదిశలా చాటి చెప్పేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు వేమన జయంతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం యోగివేమన జీవ సమాధి వద్ద అఖండ జ్యోతి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. అలాగే నేటి సమాజంలో అభివృద్ధి చెందిన ఆంగ్లంతో పాటు విధ్యార్థులు వేమనపద్యాలు బాగా నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యమంగా విధ్యార్థులు తెలుగు బాగా నేర్చుకోవాలని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి మాట్లాడుతూ ప్రజా కవి, తాత్వికుడైనటువంటి శ్రీయోగివేమన జయంతిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారికంగా ప్రకటించడం, జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఒకమహాకవి మన నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం కటారుపల్లి నందు జీవసమాధి కావడం మనందరి పూర్వజన్మ సుకృతం అన్నారు. యోగివేమన జయంతి ఉత్సవాలు అంగరంగా వైభవంగా ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించుకోవడం ఇందే మొదటిసారి అని తెలిపారు. వేమన సమాజానికి ఇచ్చిన సందేశాన్ని భావితారాలకు అందేవిధంగా ఇక్కడ మనం చూస్తున్నాం.. అనేకమైనటువంటి పద్య కావ్యాలను బండలపై చెక్కించి పొందుపురచడం జరిగిందన్నారు. ప్రభుత్వం వేమన సమాధి అయిన కటారుపల్లి ప్రాంతాన్ని పర్యాటకంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, అలాగే ఈ ప్రాంతంతో పాటూ ఇక్కడ ఉన్న తిమ్మమ్మమర్రిమాను, శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంను పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి మీ కృషి ఎంతైనా కావాలని మంత్రి రోజా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి రోజా వేమన ఆలయంలోని పూజారులతోపాటు జిల్లా కలెక్టర్, పలువరు ప్రజాప్రతినిధులకు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి వేమన చిత్రపటాలను బహుకరించారు. అనంతరం కదిరి రెడ్డి సంఘం ఆధ్వ్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జెడ్పి చైర్మెన్ గిరిజమ్మ, మాజీ మంత్రి వర్యులు శంకరనారాయాణ, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, ఆర్‌డిఓ రాఘవేంద్ర, స్థానిక తహసిల్దార్ రవికుమార్, ఎంపిపి జగన్‌మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెట్పిటిసి అమరావతి, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు మహ్మద్ ఇక్బాల్, గంగోజమ్మ, సర్పంచ్‌లు రహంతుల్లా, గజ్జల సిద్దారెడ్డి, గజ్జల రవీంద్రారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి, దినకర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎంపిడిఓ అంజినప్ప, డిఎస్‌పి భవ్యకిషోర్, సిఐ శంకర్‌నాయక్, ఎస్సై మల్లికార్జునరెడ్డి, పలు శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్రలకు కేరాఫ్ చంద్రబాబు

- మంచి మనస్సున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు
- ఐదేళ్ల టీడీపీ పాలన అధికారదాహానికే పరిమితం
- గ్రూపు తగాదాలతో అనంత అభివృద్ధిశూన్యం
- వైసీపీ వచ్చాకే శరవేగంగా అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుట్రలకు కేరాఫ్ అడ్రస్ అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నా రని అన్నారు. గురువారం ఉదయం నగరంలోని 41వ డివిజన్ లో కార్పోరేటర్ గోగుల లక్ష్మిదేవి, డివిజన్ కన్వీనర్ రాధా కృష్ణతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిం చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ప్రతి ఒక్కరికీ వివరించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి గడపకు అందిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా ఏదో ఒక పథకం అందిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని చేతల్లో నిరూపిస్తు న్నారని తెలిపారు. ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు ప్రజల్లో గతం కంటే ఆదరణ పెరిగిందని, ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయ న్నారు. చంద్రబాబు అంటేనే కుట్రలకు కేరాఫ్ అని, గతంలో ఎన్టీఆర్‌ను గద్దెదింపిన చరిత్ర ఆయనదని విమర్శించారు. అప్పట్లో ఎన్టీఆర్ రూ.2కి కిలో బియ్యం అందిస్తే చంద్రబాబు కిలో బియ్యాన్ని 5.50 చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పేరుతో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇక లోకేష్ పాదయాత్రపై ఎమ్మెల్యే అనంత స్పందించారు. ఆయన పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అనంతపురం నియోజకవర్గంలో టిడిపి హయాంలో అభివృద్ధి శూన్యమని, అప్పటి ఎంపి, ఎమ్మెల్యే, మేయర్లు ఆదిపత్యపోరుతో కాలం వెళ్లదీశారన్నారు. తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, రానున్న ఎన్నికల్లోనూ వైసీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ప్రత్యేక చర్యలు

-ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు
-అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం -డిఐజి రవిప్రకాష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఐజి రవిప్రకాష్

పుట్టపర్తి, జనవరి 19, ప్రభాతవార్త

శాంతి భద్రలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌తో కలసి డిఐజి వార్షిక తనిఖీ నిర్వహించారు. ముందుగా అన్ని పోలీస్ విభాగాల వారీగా తనిఖీలు నిర్వహించి పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాలో శాంతి భద్రతలకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. నేరాలను 80% నుండి 90% తగ్గించడం జరిగిందన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి ఫ్యాక్షనిస్టులు, వారి దుశ్చర్యలు చాలావరకు అదుపుచేయడం జరిగిందన్నారు. ధర్మవరం, రామగిరి, కదిరి, హిందూపురం, ప్రాంతాల్లో ఫ్యాక్షన్ పూర్తిగా అదుపులో ఉందన్నారు. ముందస్తుగా సమస్యాత్మక ప్రాంతాల్లో పోలస్ ఇన్‌ఫార్మర్లను తయారు చేసుకొని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఫాక్షనిస్టులు, కిరాయి హంతకులు, ముఠాలు, రౌడీ మూకలు, ఆకతాయిలు, నేరగాళ్ళు, రాజకీయ విరోధులు, అక్రమ మద్యం, నాటుసారా తయారీ విక్రేతలు, మట్న, జూదం, బెట్టింగులు, మహిళలపై వేధింపులు తదితర అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో మోపడం జరుగుతందన్నారు. ఇలాంటి వాటిపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పోలీస్ శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డిపిఓ స్పెషల్ బ్రాంచ్ డిసిఆర్‌బి అన్ని విభాగాల పనితీరుపై క్షుణ్ణంగా పరిశీలించి పనితీరు మెరుగుపరచాలని ఆదేశించడం జరిగిందన్నారు. పురావస్తు శాఖకు సంబంధించినటువంటి ఆస్తుల విషయాలపై నేరుస్తులు కానీ, ఇతరులు కానీ దురాగతాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచి 22 నేరాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో 95 సైబర్ క్రైంలు యుఎఇ కేంద్రంగా జరిగినట్లు గుర్తింపబడ్డాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సైతం సైబర్ విషయాల్లో సాంకేతిక పరిజ్ఞానం విషయాల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకోసం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

భేషుగ్గా శ్రీసత్యసాయి జిల్లా పోలీసుల పనితీరు

నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా అన్ని వనరులను సమకూర్చుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం భేషుగ్గా పని చేస్తున్నదని ఐజి రవి ప్రకాష్ అభినందించారు. పాత జిల్లాలతో పోటీ పడుతూ, 80% పనితీరు మెరుగ్గా ఉందని, మిగిలిన 20 శాతం పనితీరు సాధించాలన్నారు. ఇక్కడున్న వనరులను సద్వినియోగపరచుకుంటూ ప్రభుత్వం నుండి ఏర్పరచుకోవాల్సిన అవసరాలకు సంబంధించి నివేదికలు అందజేయాలన్నారు. ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరు పట్ల డిఐజి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మీ కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలంటే

ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలి

- సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్
- మితిమీరిన వేగం మీ కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది - ఆర్టిఓ, ఎంవిఐ

మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్, సమావేశానికి హాజరైన డ్రైవర్లు, వాహన చోదకులు

కదిరి టౌన్, జనవరి 19 ప్రభాతవార్త

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే మీతోపాటు మీ కుటుంబ సభ్ యలు మొత్తం క్షేమంగా మనుగడ సాగించేందుకు వీలవుతుందని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో గురువారం కదిరి పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా లారీ, మినీ లారీ, ఆటో, ట్యాక్సీతోపాటు స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని హిందూపురం ఆర్టిఓ కరుణసాగర్‌రెడ్డి, కదిరి మోటారు వాహనాల తనిఖీ అధికారి గురుప్రసాద్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమంలోభాగంగా వాహన డీలర్లు, స్కూల్ బస్సు యాజమాన్యం, లారీ, ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్‌తోపాటు ఆర్టిఓ బ్రేక్ ఇన్స్‌పెక్టర్లు ర్యాలీనిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ.. మధ్యం సేవించి వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోరాదన్నారు. లైసెన్సులు ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే అందరూ క్షేమంగా ఉండటానికి వీలవుతుందన్నారు. మరీ ముఖ్యంగా మితి మీరిన వేగంతో వాహనాలు నడిపి కుటుంబ యజమాని ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడ్డట్లు అవుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ భద్రతే కుటుంబానికి భద్రత అన్న విషయాన్ని గుర్తెరిగి మసులు కోవాలన్నారు. రహదారి భద్రత సూచనలు పాటించడం వల్ల ప్రమాదాల నివారణను అరికట్ట వచ్చన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన చోట అక్కడున్న వారు తక్షణం స్పందించి వారికి తగిన వైద్యసదుపాయాలు కల్పించ గలిగితే మరణాల సంఖ్య తగ్గించ వచ్చన్నారు. ప్రాణాలు కాపాడిన వారిని పోలీసు, వైద్య సిబ్బంది, మోటారు వాహనాల తనిఖీ అధికారులతో ఎలాంటి ఇబ్బందులుకలగకుండా ప్రభుత్వం చట్టసవరణ చేయడం జరిగిందన్నారు. హిందూపురం ట్రాన్స్‌పోర్ట్ అధికారి కరుణ సాగర్‌రెడ్డి, కదిరి బ్రేక్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్‌లు మాట్లాడుతూ.. డ్రైవర్లు, వాహన సోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. దీంతోపాటు పాఠశాలల బస్సులు నడిపేవారు బస్సులను కండిషన్‌లో ఉంచుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బస్సులను ఎప్పటికప్పుడు ఖండిషన్‌లో ఉంచుకోవడానికి బ్రేకులు, గేర్లు, స్టీరింగ్ వంటి వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, జూనియర్ అసిస్టెంట్ క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో డ్రిప్ ఇరిగేషన్ పరిశీలించిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మోటారు పనితీరుగురించి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

శింగనమల, జనవరి 19 ప్రభాతవార్త

ప్రభుత్వం పంపిణీ చేసిన డ్రిప్ వినియోగం, ఉత్పత్తి కేంద్రాల పరిశీలనలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శింగనమల నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం గ్రామంలో డ్రిప్ లబ్దిదారుల పొలాలను సందర్శించారు. అనంతరం శింగనమల మండలకేంద్రంలోని దోనరామేశ్వర స్వామి రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోటరీ పురం గ్రామానికి చెందిన రైతు మల్లేష్ ప్రభుత్వం పంపిణీ చేసిన డ్రిప్, మోటార్ల సహాయంతో పండిస్తున్న పంటలను పరిశీలించారు. డ్రిప్ ద్వారా ఎన్నడూ లేని విధంగా గత సీజన్‌లో మొక్కజొన్న పంట దిగుబడి సాధించ గలిగానని రైతు

మిగతా 4లో...

60 రోజుల్లో అందరిని ఏకం చేస్తాం

- వైసిపి గ్రూపులపై అబ్జర్వర్

హిందూపురం, జనవరి 19 ప్రభాతవార్త

నేను ట్రబుల్ షూటర్‌ని..నెల కింద ఇక్కడికి వచ్చినప్పుడే చెప్పాను 90 రోజుల్లో హిందూపురం పరిస్థితిని చక్కదిద్దుతానని కావునా మిగిలిన 60 రోజుల్లో అందరిని ఏకం చేస్తానని వైసిపి నియోజకవర్గం పరిశీలకులు రెడ్డి ఈశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల నుండి సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికి ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ వర్గీయులు ఎవరూ హాజరు కావడం లేదు ఎందుకని అంతేకాకుండా ఎంఎల్‌సికి సమీక్షకు ఆహ్వానించారా ? లేక పిలిచినప్పటికీ రాలేదా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా దానిపై ఆయన స్పందిస్తూ వారికి సమాచారం ఇచ్చామని చెప్పారు. ఎంఎల్‌సి షెడ్యూల్ వల్ల రాలేదని, తదుపరి సమీక్షలకు వస్తారన్నారు. ఎంఎల్‌సి వర్గీయులు కూడా వస్తారని వారు రాకపోతే వారి వద్దకే వెళ్లి మాట్లాడుతానన్నారు. తదుపరి మండలాలకు వెళ్లి మీటింగ్‌లు నిర్వహిస్తానని చెప్పారు. సీనియర్ నేత చౌలూరు రామకృష్ణారెడ్డి హత్యకు గురైన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబానికి ఇచ్చిన హామి నిలబెట్టుకుంటారని ఒక ప్రశ్నకు బదులుగా సమాధానం చెప్పారు. మున్సిపాలిటీలో వైసిపి కౌన్సిలర్లు తన్నుకోవడం, ఘర్షణ పడడం వల్ల కౌన్సిల్ సమావేశాలు జరగడంలేదని దీనివల్ల ప్రజా సమస్యలపై చర్చ జరిగే అవకాశం లేకుండా పార్టీ అపహాస్యం పాలవుతోందని చెప్పగా మున్సిపల్‌చైర్‌పర్సన్‌తో మాట్లాడి పరిస్థితి చక్కదిద్దుతానన్నారు. పార్టీ కమిటీల ఏర్పాటు ఎప్పుడని ప్రశ్నించగా వారం రోజుల్లో మంత్రి పెద్దిరెడ్డి ఇక్కడికి రానున్నారని ఆయన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ వెనకే తాము నడుస్తామని ఐపిఎస్‌గా పనిచేసి ము

ఎదురు దాడులు ఆపి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి మంత్రిగారూ..

- ఉమా మహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న టిడిపి నేత ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : ప్రశ్నించిన ప్రతిపక్షాలు, వాస్తవాలు వెలుగులోకి తెచ్చిన మీడియా సంస్థలపై ఎదురు దాడి ఆపి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు కళ్యాణదుర్గం నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు సూచించారు. గురువారం అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమా మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి మంత్రి అవినీతి భూ బాగోతులపై వస్తున్న వరుస కథనాలపై మంత్రి సరైన స్పష్టత ఇవ్వకుండా ప్రసాచం చేసిన మీడియా సంస్థలపై ఎదురు దాడి చేయడం, ప్రశ్నించిన నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం అసమంజసమని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. తాను ప్రభుత్వానికి వ్యతిరేకంగా కరోనా సమయంలో ఆనందయ్య మందు పంపిణీకు అనుకూలంగా హైకోర్టును ఆశ్రయించిపంపిణీ చేయించామని, తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించిన జంబో కమిటీపై కూడా కోర్టులో స్టే తీసుకొచ్చామన్నారు. 100 ఎకరాల చెరువు పూడ్చి వేతకు వ్యతిరేకంగా కూడా హై కోర్టులో పోరాటం చేసి రైతులకు అనుకూలంగా ఉత్తర్వులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర స్త్రీ శిశు సక్షేమ శాఖ మంత్రి భర్త తనకున్న పలుకుబడితో గన్ మెన్‌లను తీసుకొచ్చి రైతులను భయబ్రాంతులకు గురి చేసి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఉమా మహేశ్వర నాయుడు ఆరోపించారు.

కురుబమల్లికార్జునని పరామర్శించిన టిడిపి యువ నేత

కురుబ మల్లికార్జునని పరామర్శిస్తున్న టిడిపి యువ నేత

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 19 ప్రభాత వార్త : మండలంలోని బోరంపల్లి గ్రామానికి చెందిన వైస్ సర్పంచు కురుబ మల్లికార్జునని టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, ఉదయ్‌భాస్కర్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు తదితరులుపరామర్శించి, ఆరోగ్యవిషయాలనుఅడిగి తెలుసుకున్నారు.

టీడీపీ నేత మృతికి నివాళులు అర్పించిన యువ నేత

చాంద్‌బాషా భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న యువనేత ఉన్నం మారుతి చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 19 ప్రభాత వార్త : మున్సిపాలిటీ కేంద్రంలో గరీబ్ నగర్‌లో హోటల్‌చాంద్ బాషా అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతిక కాయాన్ని టిడిపి యువ నేత ఉన్నం మారుతి చౌదరి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండల పార్టీ కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, పాపంపల్లి గడ్డం రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించాలి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : అనంతపురం జిల్లా బడుగు బలహీన, దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ విగ్రహాన్ని అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ముందర గతంలో ప్రతిష్టించిన స్థలంలోనే ఆ మహానీయుని విగ్రహాన్ని పున:ప్రతిష్టించాలని జిల్లాలోని బడుగు బలహీన దళిత వర్గాల నాయకుడు అన్ని రాజకీయ పక్షాలు, అన్ని రకాల ప్రజా సంఘాలు, సహకారంతో విగ్రహాన్ని పున:ప్రతిష్టించాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి జనవరి 25న తలపెట్టే ప్రదర్శనకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఉన్నం మారుతిచౌదరి, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు అర్జి శివశంకరప్ప, కళ్యాణదుర్గం టిడిపి మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాయల్‌దొడ్డి శ్రీనివాసులు, జడ్పిటిసి కొల్లాపూరప్ప, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, సీనియర్ నాయకులు కన్నేపల్లి రాజశేఖర్‌గౌడ్, మల్లిపల్లి నారాయణ, గడ్డం రామాంజినేయులు, ఆర్కేరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిరుపాల్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహాదేవ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బి.రవి, ఏఐఎస్ఎఫ్ హనుమంతు, సిపిఐ నాయకులు బుడెన్, కన్నేపల్లి శీనప్ప, గొల్ల కెంజారప్ప, బోదపల్లి తిమ్మరాజు, గోళ్లరాము, నారాయణపురం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

యోగివేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 19 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీయోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా రెడ్డి సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ యోగివేమన ప్రజా కవి సంఘ సంస్కరణ కోసం పాటుపడిన మహాకవి అని ఉన్నత మార్గాలను నిరసిస్తూ సాధారణ ప్రజల కోసం చేయూత అందించిన మహాకవి ఆనాటి సమాజంలోని మూఢన మ్మకాలను విశ్వాసాలను వ్యతిరేకించిన మహావ్యక్తి అని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి అంజన్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బ్రహ్మానందరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి, వెంకటరెడ్డి, తదితర రెడ్డి సంఘం నాయకులు, పాల్గొన్నారు.

లేపాక్షిలో విచ్చలవిడిగా గుట్కా విక్రయాలు

- మూడింతల లాభానికి అమ్మకాలు

- రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు గాలికి

లేపాక్షి, జనవరి 19 ప్రభాతవార్త : మండలానికి సరిహద్దులోని కర్నాటక నాకేరా గిరా నుండి గుట్కా బాద్దలు లెక్కకు మిక్కిలిగా అక్రమంగా తీసుకువచ్చి మండల కేంద్రంలో కొందరు వ్యాపారులు జోరుగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుట్కా వంటి పొగాకు అమ్మకాలు పూర్తిగా నిషేధించడం జరిగింది. వీటి అమ్మకాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నా ఫలితం మాత్రం శూన్యం. నగరగెర నుండి కొందరు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి లేపాక్షి ప్రాంతంతో పాటు సరిహద్దులోని వివిధ గ్రామాలకు కూడా లేపాక్షి నుండి సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. పోలీసులు ఎంత పకడ్బంధీగా విధులు నిర్వహించినా వారి కన్నులు కప్పి గుట్కా బాద్దతో పాటు కర్నాటక చీప్‌లిక్కర్ కూడా తీసుకరావడం గమనార్హం. బస్సుల్లో వస్తే పోలీసులు ఎక్కడ తనిఖీలు నిర్వహిస్తారేమోనని పోలీసు సమయాన్ని తప్పించి ఆటోలో, ద్విచక్రవాహనాల్లో వీటిని తీసుకువస్తున్నట్లు పలువురు చర్చించుకోవడం గమనార్హం, గొంగటిపల్లిలో నిర్వహిస్తున్న ఒక దుకాణంలో కర్నాటక చీప్‌లిక్కర్ అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అంతేకాక గుట్కా ప్యాకెట్లు లేపాక్షి నుండి హిందూపురం ప్రాంతానికి కొన్ని ఆటోల్లో తీసుకెళుతున్నటు ్ల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా పోలీసులు గుట్కా, కర్నాటక మద్యం సరఫరాపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

రోడ్డు భద్రతా వారోత్సవాలు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎఐ విశ్వనాథరెడ్డి

గుమ్మఘట్ట, జనవరి 19 ప్రభాతవార్త : వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం, అతి వేగం తగదని, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని రాయదుర్గం ఎంఎఐ విశ్వనాథరెడ్డి అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్దరోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎఐ మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డుభద్రత నియమాలు పాటించి క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులు అవుతారన్నారు. నిర్లక్ష్యం అతివేగం అనర్థానికి దారితీస్తుందన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం అన్నారు. బైకులో వెళ్లేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించే టప్పుడు సీట్ బెల్టు ధరించాలని చెప్పారు. రోడ్డు భద్రతా నియామాలు పాటించాలి : అనంతపురం ఎస్సై సునీత మాట్లాడుతూ.. అతివేగం ప్రాణాలకు ముప్పు అని నెమ్మదిగా ప్రయాణించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్‌నిబంధనలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఐ విశ్వనాథరెడ్డి ఎస్సై సునీత కానిస్టేబుల్ రాఘవేంద్ర, గురకప్ప, ఆటో డ్రైవర్‌లు వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

మధుమతిరెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

-పార్టీ అబ్జర్వర్‌ను కోరిన కార్యకర్తలు


సమీక్షలో రెడ్డి ఈశ్వర్, మధుమతిరెడ్డి, తదితరులు

హిందూపురం, జనవరి 19 ప్రభాత వార్త : పార్టీ సీనియర్‌నేత దివంగత చౌలూరు రామకృష్ణా రెడ్డి సోదరి మధుమతిరెడ్డికి వచ్చే ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మండలంలోని ఆ పార్టీ కార్యకర్తలు పార్టీ అబ్జర్వర్ రెడ్డి ఈశ్వర్‌ను కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బుధవారం నుండి ప్రాంతాలవారిగా పార్టీ సమీక్షా సమావేశాలను నియోజకవర్గం పరిశీలకులు రెడ్డి ఈశ్వర్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం హిందూపురం మండల సమావేశాన్ని నిర్వహించారు. పలువురు మాజీ సర్పంచులు, తదితరులు సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి తీరువల్ల పార్టీ ఎంతో నష్టపోయిందని కార్యకర్తలకు న్యాయం జరగడంలేదన్నారు. అంతేకాకుండా పార్టీకి వైభవాన్ని తీసుకరావా లంటే మధుమతిరెడ్డికి టికెట్ కేటాయించాలని హిందూపురం స్థానాన్ని వైసిపి కైవశం చేసుకుంటుందని పేర్కొన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే టికెట్ అంశం సిఎం నిర్ణయిస్తారన్నారు. ఈ సమావేశాన్ని తాను కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేశానని అధిష్టానం దృష్టికి తీసుకెళతానని ఆయన హామి ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఎంపిపి, చౌలూరు నాగభూషణంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యోగివేమన జయంతి వేడుకలు

వేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంఎల్‌సి, తదితరులు

హిందూపురం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : యోగివేమన జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. స్థానిక ఎంఎల్‌సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎంఎల్‌సి ఇక్బాల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, న్యాయవాది రామచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ముద్దిరెడ్డిపల్లిలో రెడ్డి సంఘం ర్యాలీ : ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం

ముద్దిరెడ్డిపల్లిలో రెడ్డి సంఘం ర్యాలీ

ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో యోగివేమన బ్యానర్ చేతబూని నాయకులు ర్యాలీ నిర ్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో యోగివేమన పద్యాలు, ఆయన చూపిన మార్గంపై పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేమ జయంతి వేడుకలు

- సీయం జగన్ కు ధన్యవాదాలు తెలిపిన రెడ్డి సంఘం సభ్యులు

మహాయోగి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైసీపీ శ్రేణులు

రాయదుర్గం జనవరి 19 ప్రభాతవార్త : మహాయోగి వేమన జయంతి వేడుకలు రాయదుర్గం పట్టణం నందు టీచర్స్ కాలనీలో రిటైర్డ్ ఆర్ఐ రాజగోపాల్‌రెడ్డి ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజా కవి వేమన తన శతక పద్యాల ద్వారా సమాజంలోని దురాచారాలు, మూఢ నమ్మకాలను పారద్రోలిన సంఘ సంస్కర్త రాయదుర్గం రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గుండి గాని పల్లి హనుమంత్ రెడ్డి గౌని నాగరాజురెడ్డి, గౌని శంకర్‌రెడ్డి, గౌని శ్రీరామ్‌రెడ్డి, గౌని రామిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాసరెరడ్డి, రంగసముద్రం సుధాకర్‌రెడ్డి, రాచేపల్లి గోపాలరెడ్డి, దోసకాయల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్టీఈసీ ఆనంద్‌రెడ్డి, లింగపల్లి ఆనంద్‌రెడ్డి, మేస్త్రీ నాగరాజురెడ్డి, ఎల్ఐసి మల్లారెడ్డి, మల్లాపురం సత్తిరెడ్డి తదితర రెడ్డి సంఘం సభ్యులు శ్రీశ్రీ యోగి వేమన జయంతిని ఘనంగా జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆ ప్రకటించి ప్రతి ఒక్క కళాశాలలో కూడా జయంతిని చేయాలని అనుమతినిచ్చిన సీయం వైఎస్ జగన్ రెడ్డికి రెడ్డి సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాయల విగ్రహం ఏర్పాటుకు నవీన్ భూమిపూజ

హిందూపురం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు కోసం గురువారం మధ్యాహ్నం ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ భూమిపూజ చేశారు. నాలుగు రోజులుగా విగ్రహం ఏర్పాటు విషయంలో ఉత్కంఠ నెలకొంది. అత్యంత రద్దీ ప్రాంతం బస్టాండ్ ఎదురుగా రోడ్డు డివైడర్‌ను కొంత తొలగించి అక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు బలిజ సంఘం నాయకులు నిర్ణయించగా చట్టప్రకారం దీనికి అనుమతి ఇవ్వలేమని మున్సిపల్, పోలీసు అధికారులు స్పష్టం చేశారు. పట్టణంలో అనేక చోట్ల వున్న విగ్రహాలకు అనుమతులు వుండే పెట్టారా అంటూ వారు ప్రతిఘటిస్తూ విగ్రహం ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. వచ్చే నెల 16న రాయల జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని సంఘం నాయకులు రాయల్ గోపాల్ తెలిపారు.

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

హిందూపురం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : రాష్ట్రంలో జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న రూ.1.80 లక్షలకు బదులు 5 లక్షల రూపాయలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు తక్షణం ఇళ్లను స్వాధీనం చేయాలని, వేరే పార్టీల వారు లబ్దిదారులు అన్న వివక్ష చూపరాదన్నారు. వైసిపి సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 17 నుండి ఈ నెల 30 వరకు సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. 30న లబ్దిదారులతో మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్ర వ్యాప్త మహా ధర్నా చేపట్టనుందని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అధికారపార్టీ ఎంపిలు పార్లమెంట్‌లో ప్రశ్నించి అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బయన్న, తదితరులు పాల్గొన్నారు.

చింత ఫలం.. చేపల చెరువు లకు వేలం

గ్రామ పంచాయతీకి 29.800 ఆదాయం

వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

రాయదుర్గం, జనవరి 19 ప్రభాత వార్త : మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో చింత చెట్లు లోని చింత ఫల సాయం, చేపల చెరువును వేలంలో వేయంగా వేలం ద్వారా రూ. 29.800 లు పంచాయతీ ఆదాయం వచ్చినట్లు ఈవోఆర్డీ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు లు తెలిపారు. గురువారం ఆంజనేయస్వామి దేవాలయం నందు చింత ఫలం, చేపల చెరువుకు వేలం పాటను అధికారుల సమక్షంలో నిర్వహించారు. చింత చెట్ల వేలం పాటలో బోయ నరసింహులు రూ. 17,300 లకు పాడి వేలం పాట దక్కించుకున్నారు. అలాగే చేపల చెరువు వేలం పాటలో నాగరాజు రూ. 12, 500 లకు వేలం పాట పాడి దకి ్కంచుకున్నారు. ఈ వేలం పాట ద్వారా పంచాయతీకి రూ.29,800 ఆదాయంవచ్చిన ఆదాయాన్ని పంచాయతీసాధన నిధులకు జమచేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

గడ్డివాము దగ్ధం

- రెండు రోజుల క్రితం ద్విచక్రవాహనాన్ని నిప్పు పెట్టిన దుండగులు

- పోలీసు అధికారులు చొరవ తీసుకోవాలి

దగ్ధమైన గడ్డివాము దశ్యం

రాయదుర్గం జనవరి 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని చదం గొల్లల దొడ్డి గ్రామంలో దొక్కు ముత్తప్ప అనే రైతు ఇంటి దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో గడ్డివాముకు బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గడ్డి వాము పూర్తిగా కాలి బూడిద అయింది. దీంతో రూ. లక్షా 50వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రత్యేక చొరవ చూపి దుండగులను గుర్తించి చర్యలు తీసుకుని ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూడాలని వ్యవసాయ అధికారులకు రైతు విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులు క్రితం గుర్తు తెలియని దుండగలు ద్విచక్రవాహనానికి నిప్పు పెట్టారు.

డాక్టర్లు అందుబాటులో లేక వ్యక్తి మృతి

మృతి చెందిన దృశ్యం

అమరాపురం, జనవరి 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని కాచికుంట గ్రామం నుంచి మలయనూరు గ్రామానికి చెందిన నాగరాజు (50) అనారోగ్యంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించి చికిత్స నిమిత్తం అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకోస్తూ మార్గమధ్యంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి చూపించారు. అయితే పరిస్థితి విషయంగా ఉందని తెలియజేడంతో అమరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకోచ్చారు. అయితే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది నాగరాజుకు వైద్య సేవలు అందించారు. అనంతరం మృతి చెందారని వైద్య సిబ్బంది తెలియజేయడంతో మృతుని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా నాగరాజు మృతి చెందారని ఆక్రోశం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్, కానిస్టేబుల్ వెంకటమ్మతోపాటు అమరాపురం జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి ఆసుపత్రి వద్దకు విచ్చేసి మృతుని దేహాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతోనే మృతి చెందుతున్నారని బంధువులు కన్నీరు మన్నీరు అయ్యారు. 24 గంటల వరకు వైద్య సేవలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ప్రజా ప్రతినిధులకు తెలియజేయగా.. దీనిపై డాక్టర్ డాక్టర్ తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లి డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రజా ప్రతినిధులు తెలిపారు.

నేటి నుంచి ఆధార్ మొబైల్ క్యాంపు ఏర్పాటు

అమరాపురం, జనవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని సచివాలయ పరిధిలో ఆధార మొబైల్ కా ్యంపు సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు. నేడు 20వ తేదీ న తమ్మీడేపల్లి -1, హేమావతి -2, 21న అమరాపురం-1, 2, నిద్రగట్ట. 23 న హలుకూరు -1,2, ఆలుదపల్లి . 24వ తేదీన కె. శివరం, బసవనపల్లి, మద్దనకుంట గ్రామసచివాలయాల పరిధిలో ఆధార్ క్యాంపు అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు సంబంధించిన ఆధార్ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని ఆధార్ ప్రారంభం అయినప్పటి నుంచి పేరులో మార్పులు, జనన తేదీ మార్పులు, పేర్ల మార్పులతోపాటు ఇతర ఆధార్ సమస్యలను పరిస్కరించుకోవచ్చునన్నారు. చిన్నారులకు కూడా ఆధార్ తీయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో తెలిపారు.

వేమన జయంతి వేడుకలకు హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు

వేమన జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యేలు

రాయదుర్గం, జనవరి 19 ప్రభాత వార్త : సత్యసాయి జిల్లాలోని కదరి నియోజకవర్గం పరిధిలోని కటారు పల్లి గ్రామంలో నిర్వహించిన వేమన జయంతి వేడుకలకు మంత్రి రోజా, స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డితోపాటు రాయదుర్గం ఎమ్మెలే ్య ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, సతీమణి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి సంక్షేమ నాయకురాలు కాపు భారతి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో దురాచారాలు, మూఢ నమ్మకాలు పారద్రోలేందుకు వేమన శతకాలు ఎంతగానో ఉపయోపడ్డాయన్నారు.

ఏటిఎం మార్చి డబ్బు నొక్కేశాడు

చిలమత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త : మండలంలోని సంజీవరాయునిపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు శ్రీనివాస్‌రెడ్డి ఏటిఎంను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. గుర్తుతెలియని ఆ దొంగ అనంతరం కోడూరు వద్ద నెంబర్-1 ఏటిఎంలో డబ్బులు డ్రా చేయగానే శ్రీనివాసరెడ్డికి మెసేజ్ వచ్చింది. తన వద్ద ఏటిఎం వున్న ఎవరు డ్రా చేశారని ఖంగుతిన్నాడు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు, అనంతరం తన వద్ద వున్న ఏటిఎం చూసుకోగా ఆ ఏటిఎంను వేరే వ్యక్తిదని దొంగ తెలివిగా ఏటిఎం మార్చినట్లు తెలుస్తోంది. ఎక్కడ మార్పిడి జరిగిందో బాధితునికి అంతుచిక్కడంలేదని చెబుతున్నాడు. కోడూరు నెంబర్-1 ఏటిఎంలో పుటేజి పరిశీలించగా దొంగ తెలివిగా మాస్క్ ధరించి డబ్బులు డ్రా చేసుకున్నాడు. దొంగను పట్టుకుని డబ్బును ఇప్పించాలని బాధితుడు కోరుతున్నాడు.

నేడు ఎంపి కొత్తపల్లి, గౌరాజుపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

- ప్రాథమిక పాఠశాలలో మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవం

- హాజరు కానున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

- విజయవంతం చేయాలని ఎంపిడివో

రొద్దం, జనవరి 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపాన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంపు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అలాగే మండల పరిధిలోని ఎంపి. కొత్తపల్లి, గౌరాజుపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుననీ ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరువుతున్నారని . ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు హాజరై విజయవంతం చేయాలని ఎంపిడివో తెలిపారు.

దొడ్డ గట్టమ్మ కరియమ్మ దేవతల దేవాలయ జీర్ణోద్ధారణ విగ్రహ ప్రతిష్టాపన

నూతన దేవాలయం

గట్టమ్మ విగ్రహం

**అమరాపురం, జనవరి

కంది పంట కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం

- మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర వెల్లడి

పామిడి, జనవరి 19 ప్రభాతవార్త

మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

2022 ఖరీఫ్‌లో రైతులు పండించిన కంది పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించటం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం నందు గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడిన మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర కంది పంట కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంది పంటను పండించిన రైతులు శుక్రవారం నుండి పట్టాదారు, బ్యాంకు ఖాతా పాసు పుస్త కం, ఆధార్‌కార్డులను తీసుకుని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పామిడి మండలంలో 2022 ఖరీఫ్‌లో మొత్తం 2130 ఎకరాల్లో రైతులు కంది పంటను సాగుచేశారన్నారు. ప్రత్యేక కేంద్రాల ద్వార కొనుగోలు చేస్తున్న కంది పంట ఒక క్వింటాల్ ధర రూ.6660గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. అందువల్ల కంది పంటను పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర కోరారు.

రాష్ట్రస్థాయి వేమన పద్యాల పోటీలు

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వేమన జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి వేమన పద్య పోటీలు ప్రొద్దుటూరులో నిర్వహించినట్లు రాష్ట్ర అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతపురంజిల్లా అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుబ్బా కిషోర్‌రెడ్డి పేర్కొన్నా రు. రాష్ట్రస్థాయి పోటీలలో కడప జిల్లా ఫస్ట్ విన్నర్ 12వేలు, సెకండ్ విన్నర్ అనంతపురం లక్ష్మిస్కూల్ 9వేలు, గురు గణేష్ 3వ బహుమతి లక్ష్మి స్కూల్ 1500, కన్సులేషన్ విన్నర్ ఈశ్వరి లక్ష్మిస్కూల్ 1500లకు అందజేశారు.

జాతీయ యువజన వారోత్సవాల ముగింపు కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

.నెహ్రూ యువ కేంద్ర అనంతపురంలో, ఎస్సార్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా ముగింపు కార్యక్రమం అవర్‌నెస్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనంతపురం కోఆర్డినేటివ్ టౌన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ విచ్చేసి మాట్లాడుతూ.. యువతి యువకులు స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర డిడిఓ జి.శ్రీనివాసులు, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు శంకర రమేష్, కరస్పాండెంట్ బసవయ్య, ప్రిన్సిపాల్ ఎం.రమేష్, ఉపాధ్యాయులు కిరణ్, జనార్ధన్, వంద మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలు

ఎస్కేయూ, జనవరి 18 ప్రభాతవార్త

జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

ఎస్కేయూ యూనివర్సిటీలోని శ్రీ కృష్ణదేవరాయ విగ్రహం వద్ద రాష్ట్ర రథసారథి (ఏపిసిసి) అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలను ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర యూనివర్సిటీ కన్వీనర్ యనమల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోయనమల ప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం మన రాష్ట్ర రథసారది గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో బలోపేతం అవుతుందని, దశ దిశ మారుతుందని, అదే విధంగా పాదయాత్ర చేపడుతున్న శుభ సందర్భంగా ఆయనకు మంచి ఆరోగ్యాన్ని ఆదేవుడు ప్రసాదించాలని, భవిష్యత్తులో ఆయన సేవలు భారతదేశానికి మార్గదర్శకంగా ఉండాలని రాష్ట్ర యూనివర్సిటీ కన్వీనర్ యనమల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడారు. అదే విధంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్‌జోడో యాత్ర చేపడుతున్న రాహుల్ గాంధీ నాయకత్వం మన దేశానికి చాలా అవసరమని యువతకు ఆదర్శప్రాయమని 2024 సంవత్సరంలో ప్రధానమంత్రి కావాలని భారతదేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసిసి అధ్యక్షులకు ఎన్ఎస్ యుఐ నాయకులు, విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాలు సురేష్, హర్షవర్ధన్, శ్రీనివాసులు, నాగేశ్వరావు, వినోద్, హజీవుల్లా, స్టీఫెన్, తిప్పన్న, కుమారస్వామి, రాజారావు, రాజ్ కుమార్, మధన్, అరవిందస్వామి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వేమన జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు

పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

.ప్రముఖ యోగి వేమన జయంతి సందర్భంగా వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వేమన ఫౌండేషన్ నిర్వహించిన 100 పాఠశాలలో అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ హైస్కూల్, లిటిల్‌ప్లవర్ స్కూల్, భరత్ విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలి

- ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఒంటేరు శ్రీనివాసులు

జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల పదోన్నతుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కొత్తూరు జూనియర్ కళాశాల, కెఎస్ ఆర్ జూనియర్ కళాశాల, పాతూరు జూనియర్ కళాశాలతోపాటు వృత్తి విద్యా కళాశాలను గుఏరువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అధ్యాప కుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా కళాశాలలో పదోన్నతులు ఇవ్వకపోవడంతో అధ్యాపకులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. సకాలంలో పదోన్నతులు కల్పించకపోవడం వల్ల ఎన్నో ప్రిన్సిపాల్, ఆర్ఐఓ, డిగ్రీ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రోజాను కలిసిన మండల నాయకులు

తలుపుల,జనవరి19,ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ పరిదిలోని కటారుపల్లిలో వెలసిన శ్రీ మోగివేమన జయంతి ఉత్సవాలకు హాజరైన మంత్రి రోజాను తలుపుల మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు.మంత్రిని కలిసిన వారిలో ఎంపిపి మహమ్మద్ రఫినాయక్,మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ డి,కె.బాబు, ప్రభువర్ధన్,సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో యోగివేమన జయంతి వేడుకలు

పుట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త

యోగివేమనకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజాకవి, సంఘసంస్కర్త యోగివేమన పేరు వినని తెలుగువారు వుండరన్నారు. వేమన పద్యాలు చదివి అర్థం చేసుకోవడానికి వీలుగా వున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో వేమన పద్యాలు చదివించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. దాదాపుగా 5 వేల వరకు అపూర్వమైన పద్యాలను రచించారన్నారు. తెలుగు సమాజానికి తన పద్యాల ద్వారా వెలుగు నింపిన ప్రజాకవి యోగివేమన అని ఆయన వ్రాసిన ప్రతి పద్యం ఆణిముత్యమని తెలుగువారి గుండెల్లో సజీవంగా వున్న ప్రజాకవి యోగివేమన అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ఉపాధ్యక్షులు ములి సూర్యనారాయణరెడ్డి, జానపద కళాకార జిల్లా కార్యదర్శి గాంధీ, ప్రధాన కార్యదర్శి కుపేంద్రరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

పుట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రాన్ని గురువారం ఎంపిడిఓ యోగానందరెడ్డి పరిశీలించారు. ఈ నెల 19 నుండి 24వతేదీ వరకు మండలంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గురువారం పుట్లూరు, కడవకల్లు, మడ్డిపల్లి, తక్కళ్లపల్లి గ్రామాల్లోని సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల వాలంటీర్లు ఆయా తేదీల్లో గ్రామ ప్రజలకు ఆధార్ సేవలు అందించాలని ఆయన తెలియచేశారు.

ఆపద సమయంలో ఆ ముగ్గురు రక్తదానం

యాడికి, జనవరి 19 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ముగ్గురు వ్యక్తులకు గురువారం రక్తదాతల ద్వారా రక్తదానం చేయించినట్లు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. తాడిపత్రి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లీశ్వరి అనే మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అవసరం కాగా మొలకతాళ్ల హరినాథ్‌రెడ్డి రక్తదానం చేశాడు. థామస్‌రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణకు ఓ పాజిటీవ్ రక్తం అవసరం కాగా యాడికి పట్టణం సాయివరపు నాగరాజు తాడిపత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న యాడికి మండలం పిన్నేపల్లికి చెందిన రామక్కకు బి పాజిటీవ్ రక్తం అవసరం కాగా పెద్దపప్పూరు గ్రామానికి చెందిన చింతా అశ్వర్థ్ తాడిపత్రి పట్టణానికి వెళ్లి రక్తదానం చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఆయా కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. రక్తం కావాల్సిన వారు, రక్తదానం చేయాలనుకున్న వారు 9912099782, 8686808333కు సంప్రదించాలని వారు తెలిపారు.

శ్రీషిరిడిసాయినాథునికి అభిషేకాలు

యల్లనూరు, జనవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కృష్ణ బోర్డు రాయలసీమలోనే ఉండాలి

- నంద్యాలలోరాయలసీమ ధర్మదీక్షలో ఏవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ

నంద్యాలలో నిర్వహించిన రాయలసీమ ధర్మదీక్షలో మాట్లాడుతున్న కెవి.రమణ

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) కార్యాలయాన్ని రాయలసమీలోనే ఏర్పాటు చేయాలని, తద్వారా ఈ ప్రాంత రైతులకు జల వనరుల వినియోగంలోన్యాయం జరుగుతుందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అన్నారు. కెఆర్ఎంబి కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాయలసీమ సాగునీటిసమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు దశరథ రామిరెడ్డి ముఖ్య అతిథిగా నంద్యాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన రాయలసీమ ధర్మదీక్ష కార్యక్రమంలో అనంతపురం నుంచి వెళ్లిన ఏవిఎస్ఎస్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా కెవి.రమణ మాట్లాడుతూ.. రాష్ట్రనది యాజమాన్య బోర్డును విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంత రైతులు, ప్రజల ప్రయోజనాలు సంక్షేమం దృష్ట్యా ఇక్కడ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్ఎస్ జాయింట్ సెక్రెటరీ సీనియర్‌జర్నలిస్టు కెపి.కుమార్, రాయలసీమ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఎస్ఎస్‌బిఎన్ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో 11 మందితో ఎస్ఎస్‌బిఎన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకోవడం జరిగింది. కళాశాల అధ్యక్ష కార్యదర్శి లుగా అజయ్‌కుమార్, నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా సాయి రాహుల్, నారాయణస్వామి, సహాయ కార్యదర్శిలు గౌతమ్, రంజిత్‌కుమార్, సోమశేఖ ర్, కమిటీ సభ్యులుగా చైతన్య, శ్రావణి, సువర్చలాదేవి, చరిత ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని అధ్యక్ష, కార్యదర్శిలుగా ఎన్నుకున్నందుకు సహకరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు రుషికేత్‌రెడ్డి, సంజీవ్, నగర నాయకులు సంపత్, సందీప్, పవన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి రోజాకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

తనకల్లు, జనవరి 19, ప్రభాతవార్త:

మంత్రి రోజాకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

మండల పరిధిలోని చీకటిమానివల్లి బార్డర్‌లో పర్యాటక శాఖమంత్రి ఆర్‌కే రోజా ప్రవేశించడంతో ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి మండల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కటారుపల్లి నందు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించు శ్రీయోగివేమన జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి రాష్ట్ర సాంస్కృతిక, పార్యటక శాఖామాత్యులు ఆర్‌కే రోజా విచ్చేసు న్న సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల కనీ వ్‌నర్ మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసనాయుడు, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీచైర్మెన్ రామ్‌దేశాయిరెడ్డి, నల్లచెరువు ఎంపిపి రమణారెడ్డి, మైనార్టీనాయకుడు బాబాఫక్రుద్దీన్, పూల సిద్దారెడ్డి, శీన, గౌస్‌పీర్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీలను నడిసంద్రంలో ముంచిన వైకాపా ప్రభుత్వం

- మంత్రి నాగార్జున వ్యాఖ్యలు హాస్యాస్పదం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సెల్ నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎస్సీలను రాజకీయ చదరగంలో పావులుగా వాడుకుని నడిసంద్రంలో ముంచి వైకాపా ప్రభుత్వం పైశాచిక అనందం పొందుతోందని ఎస్సీ సెల్ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాధ్రి పేర్కొన్నారు. మండలంలోని కొండకమర్ల టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన మూడన్నరేళ్ళ గడిచినప్పటికి రాష్ట్రంలో దళితుల పట్ల వారి సంక్షేమం పట్ల దృష్టిసారించలేదన్నారు. అయితే కర్నాటక రాష్ట్రం మైసూరులో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరగ నాగార్జున దళితుల అభివృద్ధి కోసం వైకాపా ప్రభుత్వం రూ 49710 కోట్లు ఖర్చు చేసినట్లు గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దళితుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఏయే పథకాలకు ఎంత నిధులు ఖర్చు చేశారో బహిరంగ చర్చకు రావాలని మంత్రి నాగార్జునకు సవాల్ విసిరారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై హైకోర్టు ప్రభుత్వాన్ని మందలించిన మాట వాస్తవమా కాదా రాజ్యాంగ బద్ధమైన హైకోర్టు తీర్పును కాదని అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం ఎంత వరకూ సమజసం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో దళితుల అభివృద్ధి, సంక్షేమ కొరకు 27 రకాల పథకాలను ప్రవేశపెట్టి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా వేలకోట్లను ఖర్చు చేసి వారి ఎదుగుదలకు ఆహర్నిశలు పాటుపడిందన్నారు. వైకాపా ప్రభుత్వం ఎస్సీ కులాల మధ్య చిచ్చుపెట్టి మాల, మాదిగ కార్పోరేషన్‌లుగా విభజించి ఆ కార్పోరేషన్‌లకు చిల్లి గవ్వకూడా నిధులు ఇవ్వకుండా కాలం వెలిబుతున్నారని మండి పడ్డారు. దళితుల విద్యాభివృద్ధికి చంద్రబాబు విదేశీ విద్య ప్రేవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఎస్సీల విదేశీ విద్యను దూరం చేశాడని హితవు పలికారు. దళితుల పట్ల మీరు అవలంబిస్తున్న వైఖరి దళిత జాతి పరిశీలిస్తోందని వైసిపిని ఇంటికి పంపే రోజులు దగ్గరలో ఉన్నాయన్న సంగతి గురె ్తరిగి మసలుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మణ , దారా ప్రసాద్, బడిశం సురేష్, ఎస్సీసెల్ నాయకులు పాల్గొన్నారు.

లింగ వివక్ష వద్దు..ఆడ మగ ఇద్దరూ సమానమే..!

-మోపిడి, వెలిగొండ జెడ్పీ హైస్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు

విద్యార్థులుక అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్‌లు

ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త

లింగ వివక్ష విడనాడాలని ఆడ, మగ ఇద్దరూ సమానమేనని హెల్త్ ఎడ్యుకేటర్లు ఎస్.యండి.షఫీ, యు.వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్ఓ నాగరంగయ్య ఆధ్వర్యంలో, వెలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.వి.అనికేత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్లు ఎస్.యండి.షఫీ, యు.వెంకటరమణ మాట్లాడుతూ నేటి సమాజంలో తల్లిదండ్రులు కొందరు మగబిడ్డ వారసుడుగా కావాలని అపోహాలు, మూఢనమ్మకాలతో గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ శిశువని తేలితే బ్రూణ హత్యలను పాల్పడుతున్నారని ఇది చట్టరిత్యా నేరం కావడంతోపాటు హేయమైన చర్యని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి 1,000 మంది పురుషులకు 920 మంది మాత్రమే స్త్రీలు ఉన్నారని స్త్రీల నిష్పత్తి తగ్గితే వివిధ రకాల లైంగిక నేరాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. మోపిడిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధరమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియ హెబ్బిబా, సచివాలయ ఏఎన్ఎం అనూష, సీఓ భగవాన్‌దాస్, వెలిగొండలో జరిగిన కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఏఎన్ఎం నాగేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- ఏడిఏ సత్యనారాయణ

ఓబుళదేవరచెరువు, జనవరి 19, ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో అధిక లాభాలు పొందాలంటే రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని కదిరి సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్బీకేలో ఆర్బీకే సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ప్రభుత ్వం 2023వ సంవత్సరాన్ని జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించిందన్నారు. రైతులను చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు అవగాహన కలిగించాలని సూచించారు. అంతకు ముందు ఇగళూరులో ఆర్బీకే భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఇనగళూరులో క్వినోవా, ఆకుతోటపల్లిలో మొక్కజొన్న, లేపాక్షి వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు

యోగివేమన సమాధిని దర్శించుకున్న సర్పంచ్ పంఛరత్నమ్మ ఉత్తన్న

స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన ఎంపిపి రమణారెడ్డి, వైసిపి నాయకులు

నల్లచెరువు, జనవరి 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని యోగివేమన ఆలయం నందు ఆలయ అర్చకులు యోగివేమన జయంతి వేడుకలను నిర్వహించారు. ఉదయం అనంతరం అభిషేకాలు, ప్రత్యేక పూజలతో ధూప దీప నైవేధ్యాలతో అలంకరించి భక్తులకు దర్శనిమిచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ పంఛరత్నమ్మ ఉత్తన్నను ఆహ్వాన పలికి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక ఆహ్వానం మేరకు మండల ఎంపిపి రమణారెడ్డిని గౌరవంగా ఆహ్వానించారు. యోగివేమన స్వామికి గజమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ఆయన మాట్లాడుతూ వేమన పద్యాలు సమాజంలో చైతన్యం తీసుకొచ్చాయని, సామాజిక చైతన్యానికి స్ఫూర్తి అని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా వేమన పద్యాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీయోగివేమన చిత్రపటాన్ని పురవీధుల గుండా ఊరేగించి భక్తులు స్వామివారికి కాయకర్పూరాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసిస్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, యూసఫ్, అంజనమ్మ, హైటెక్ రమణ, ఎంపిటిసిలు సుమియా, భాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ బట్టిహైదర్‌వలి, అగ్రి బోర్డ్ చైర్మెన్ ముస్తఫా, డైరెక్టర్‌లు ఆదిమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణం, మాజీ సర్పంచ్‌లు రవికుమార్‌రెడ్డి, యువనాయకులు సానేహరినాథ్‌రెడ్డి, అక్బర్, వేమన స్వామి భక్తులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

50 గ్రామాలకు భూసుపోసన భూమి పూజ

కరపత్రాలు విడుదల చేస్తున్న సేవా భారతి సభ్యులు

నల్లచెరువు, జనవరి 19, ప్రభాతవార్త:

మండలంలోని సేవాభారతి ఆద్వర్యంలో గురువారం మార్కండేయ స్వామి దేవస్థానం నందు సేవా సమితి సభ్యులు భూసుపోసన భూమి పూజ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సేవా భారతి అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ సేవా సమితి సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ దేశవ్యాప్తంగా పీడిత సోషిత పేద బలహీన వర్గాల క్షేమ కోసం నిరంతరం సేవ కార్యక్రమాలు చేస్తూ గ్రామాలలోని రైతుల కోసమే 01.2.2023 బుధవారం మాఘ శుద్ధ ఏకదాశి నుండి 05.02.2023 ఆదివారం మాఘ

మాకు రావాల్సిన రూ.80 లక్షలు చెల్లించండి

సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షులు డా.మునిరత్నం

అనంతపురం న్యూటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

మాకు రావాల్సినరూ. 80లక్షలను వెంటనే చెల్లించి న్యాయం చేయాలని సాయి మహేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షులు డా.మునిరత్నం మున్సిపల్ అధికారులను కోరారు. గురువారం నగరంలోని సొసైటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని రెండవ అంతస్తు (టవర్‌క్లాక్ సమీపంలోని మున్సిపల్ కాంప్లెక్స్)ను 33 సంవత్సరాలు లీజుకు తీసుకున్నామన్నారు. ఈ రెండో అంతస్తు నిర్మాణానికి సైతం దాదాపు రూ 1.20 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా లీజు సమయం ముగియలేదన్నారు. ప్రభుత్వం 2008 నవంబర్ 18న జీవో నెం:770ని విడుదల చేసిందని, ఈ జీవో ప్రకారంగా కోర్టులో వాజ్యం నడిచి కోర్టు ఉత్తర్వుల ప్రకారం కొంత మొత్తం చెల్లించారన్నారు. అయితే న్యాయస్థానం తెలిపిన మేరకు ఇంకా తనకు దాదాపు రూ.80 లక్షలు రావాల్సివుందని, ఈ వ్యవహారం నడుస్తుండగానే ఎలాంటి సమాచారం లేకుండా ఈనెల 18న తమ పరిధిలోని భవనాన్ని కాస్త పాక్షికంగా పగలగొట్టారని, ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ని అడగితే తమకు తెలియదని చెబుతున్నారన్నారు. అయితే ఎవరు పగలు గొట్టమని వర్కర్లను పంపారో పోలీసులే చెప్పాలన్నారు. పగలు గొట్టే సమయంలో పోలీసులు రక్షణగా ఉన్నారని తెలిసిందన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. చట్ట ప్రకారంగా తమకు రావాల్సిన బకాయిలు వచ్చే వరకు తమ పరిధిలోని భవనాన్ని పగలుగొట్టకుండా చూడాలని మున్సిపల్ కార్యాలయం అధికారులను కోరుతున్నామన్నారు. మాకు న్యాయం చేయక పోతే మళ్లీ న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారంగా పోరాటం చేస్తానన్నారు.

మాట్లాడుతున్న సొసైటి అధ్యక్షులు డా.మునిరత్నం

పాళ్యంలో సబ్ స్టేషన్ నిర్మిస్తాం - ఏపిఎస్పీడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేఘరాజు

పామిడి, జవనరి 19 ప్రభాతవార్త

పాళ్యం కేంద్రంగా 33 కేవి సబ్‌స్టేషన్ మంజూరైందని త్వరలోనే అక్కడ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి చేయటం జరుగుతుందని ఏపిఎస్పీడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేఘరాజు పేర్కొన్నారు. స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం నందు గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడిన ఏపిఎస్పీడిసిఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేఘరాజు పాళ్యంలో సబ్‌స్టేషన్ మంజూరు కోసం కృషి చేసిన మాజీ ఎంఎల్ పీ పాళ్యం నారాయణరెడ్డి, నిర్మాణం కోసం స్థలాన్ని అందించిన కత్తిమల రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న కాలనీలోని నిర్మాణ గృహాలకు సర్వీసు మీటర్ కోసం డిపాజిట్ అవసరం లేదన్నారు. రోడ్డు క్రాసింగ్, ప్రమాదకర స్థలాలు, డ్యామెట్ విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ స్తంభాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని అందుకోసం 66 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయని తెలిపారు. జగనన్న కాలనీలో గృహాలను నిర్మించుకున్న లబ్దిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా, ఆధార్‌కార్డుతో మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం నందు ధరఖాస్తు చేసుకుంటే మీటర్, సర్వీసువైరును ఉచితంగా అందించటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. మండల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతన్న మేఘరాజు

రైతులు పండించిన కందుల కోనుగోలుకు ఏర్పాట్లు

మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం రూరల్, జనవరి19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని రైతులు పండించిన కందుల కోనుగోలు కోసం గ్రామాల్లోని ప్రతి ఆర్‌బికే సెంటర్‌ల్లో ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటే శ్వరప్రసాద్ తెలిపారు. గురువారం పూలకుంట గ్రామంలో ఆయన పర్యటించి రైతులు పండి ంచిన కందులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన కందులను కోనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో కందులు కోనుగోలు కోసం ఆర్‌బికే సెంటర్ల ఏర్పాట్లు చేయడం జరిగిందని కావున కందులు పండించిన ప్రతి రైతు తప్పనిసరిగా ఆర్‌బికేలో రిజిస్ట్రేషన్ చేసుకో వాలని ఆయన రైతులను కోరారు.దళారులను నమ్మి కందులు పండించిన రైతులు జాగ్రత్తలు తీసుకో వాలని ప్రభుత్వం కంది మద్దతూ ధర రూ.6600 కేటాయించడం జరిగి ందని ఈ మద్దతూ ధరతో రైతుల నుంచి కందులను ఆర్‌బికేలో కోనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన పూల కుంట గ్రామంలో రైతులు పండించిన కందులను ఏఈఓ మురళికృష్ణ, రైతులతో కలసి పరిశీలించారు.

రైతులు పండించిన కందులను పరిశీలిస్తున్న ఏఓ వెంకటేశ్వరప్రసాద్

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని వెంటనే పున:ప్రతిష్టించాలి

- అఖిల పక్ష పార్టీ నేతల డిమాండ్

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని వెంటనే పున:ప్రతిష్టించాలని అఖిల పక్ష పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో అఖిల పక్ష పార్టీ నేతలు అవే సంస్థ జిల్లా అధ్యక్షులు బంగినాగ, తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరాములు, కెసి.నారా యణస్వామి, సిపిఐ పార్టీ నుంచి చెన్నప్ప యాదవ్, మధుయాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి రామ్‌చరణ్, ఎమ్మార్పిఎస్ నుంచి అప్పా ఓబులపతి, రామాంజి నేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్ విగ్రహాన్ని తొలగించిన చోటనే పున:ప్రతిష్టించాలని ప్రభుత్వానికి ఈ నెల 25వ తేది వరకు సమయం ఇస్తున్నట్లు లేకుంటే 26వ తేదిన తామే విగ్రహాన్ని పున:ప్రతిష్టిస్తామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని వారు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న అఖిల పక్షపార్టీ నేతలు

అభివృద్ధి పేరిట మా పొట్టలు కొట్టకండి - రైతన్నల ఆవేదన - తగు న్యాయం కల్పిస్తేనే సర్వేకు సమ్మతిస్తాం

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఒ తిప్పేనాయక్

ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

ముదిగుబ్బ, జనవరి 19 ప్రభాతవార్త

వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న తమ సాగుభూములను అభివృద్ధి పేరిట గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం కోసం సర్వే పనులు చేపట్టిందని నేటికి రైతులు నష్టపోయే భూమి విస్తీర్ణం పరిహారం ప్రకటించకపోవడం అన్యాయమని ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ భూమి లభించడం క్లిష్టతరంగా వున్న పరిస్థితుల్లో ప్రభుత్వం అరకొర పరిహారం అందిస్తామని తెలపడం దారుణమని తమ భవిష్యత్తుకు భద్రత కలిగేలా పరిహారం అందించాలని మండలంలోని కొండగట్టుపల్లి, దేవరగూటిపల్లి గ్రామాల రైతులు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పనుల కోసం స్థలాన్ని గుర్తించి రైతులతో చర్చించడానికి వచ్చిన ఆర్డీఒ తిప్పేనాయక్ ఎదుట ఆ గ్రామాల రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర పరిహారం అందిస్తే మేము ఎలా జీవించాలో అర్థం కావడంలేదని ఆర్డీఒ ఎదుట కొండగట్టుపల్లికి చెందిన రైతు ఆవేదనతో రహదారి నిర్మాణం కారణంగా తన మొత్తం భూమిని కోల్పోయే ప్రమాదం వుందని తద్వారా జీవనోపాధి కోల్పో యి బజారున పడాల్సి వస్తుందని అప్పటికే సిద్ధంగా వుంచుకున్న పురుగు లమందు సేవించడానికి ప్రయత్నించగా అక్కడున్న పోలీ సులు అడ్డుకు న్నారు. అనంతరం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభు త్వం ఎకరాకు 5 లక్షల రూపాయల వరకు పరిహారం అందిస్తుందని పూర్తిగా భూములు కోల్పోతున్న రైతులకు ఆర్‌అండ్‌ఆర్ పథకం ద్వారా పరిహారం అందిస్తామని ఆర్డీఒ హామి ఇవ్వడంతో అక్కడ సమస్య సద్దుమనిగింది. అయితే ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పరిసర ప్రాంతాల్లో ఎకరా 30 నుండి 35 లక్షల రూపా యల వరకు ధర పలుకుతోందని ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలు మేము ఏ విధంగా తీసుకోవాలో మీరే చెప్పాలంటూ అధికారులపై మండిపడ్డారు. ఎనుములవారిపల్లి గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వం అందించే సాయం చాలా తక్కువగా వుందని వీటిపై రెండు రోజుల్లో కలెక్టర్‌కు, సంబంధిత ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ తామని ఈ సమస్య పరిష్కారం అయిన తరువాతే సర్వేకు సమ్మతిస్తామని లేకుంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమన్నారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఇక్కడ నిరసన కార్యక్రమం చేస్తున్న రైతులతో మాట్లాడి నిరసన విరమింపచేశారు.

ఈకెవైసి అనుసంధానం గురించి పెన్షనర్లు ఆందోళన పడవద్దు

అనంతపురం కల్చరల్, జనవరి 19 ప్రభాతవార్త

జిల్లాలోని చాలా మంది పెన్షనర్స్ హెర్బ్ ఇకెవైసి గురించి తెలియక, కొంత మంది మొబైల్‌లో హెర్బ్ ఆప్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రయత్నం చేసినప్పుడు కొన్ని సందేహాలు రావడం, అలాగే గడువు తేది ఈ నెల 20 తేది అని తదితర అంశాలతో ఆందోళన చెందుతూ జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాల యంనకు రావడం, జిల్లా నలుమూలల నుంచి, తర రాష్ట్రాలలో/ విదేశాల్లో ఉన్న పెన్షనర్స్ నుంచి ఫోన్ కాల్స్ రావడం నేపథ్యంలో డిటిఓని కలిసి ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, పెన్షనర్స్ ఆందోళనను తెలియ జేయడమైందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్పలు తెలియజేశారు.

టిడిఓతో మాట్లాడుతున్న పెన్షనర్స్ అసోషియేషన్ నేతలు

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా ప్రజాకవి యోగి వేమన జయంతి

అనంతపురం క్రైం, జనవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ప్రజా కవి యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఏ.హనుమంతులు జయంతి కార్యక్రమాన్ని జరిపారు. వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ.. అప్పటి సమాజ పోకడలను ఎత్తి చూపుతూ భాషను, భావాన్ని పద్య రూపంలో ప్రజలకు చేరువ చేసిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. ఆయన పద్యాలు నేర్చుకుని భావం అర్థం చేసుకోవడమే కాదు నిజ జీవితంలో అను సరిస్తే చాలా బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీని వాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శివరాముడు, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, పురు షోత్తం, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన చిత్రపటానికి నమస్కరిస్తున్న అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

మండల పరిధిలో పెరవలి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు కేవలం అన్నం పప్పు మాత్రమే వడ్డిస్తుండటంతో మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహకులు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు కోడి గుడ్డు అందించడం లేదని తెలపడంతో ఎందుకు కోడిగుడ్లు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వహిస్తే ఏజెన్సీ నిర్వహకులపై చర్యలు ఉంటా యని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

పంట పొలాల్లో డ్రిప్ ఇరిగేషన్ పరిశీలించిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. జిల్లాలో భూ గర్భజల మట్టం పెరగడం వల్ల ఎండిపోయిన బోర్లు సైతం తరిగి వినియోగించు కోగలుగుతున్నామన్నారు. నీటిలోని వ్యర్థప దార్థాలను జల్లెడ పట్టడమే కాకుండా పోషకాలను సైతం సులభంగా పంటకు అందించగలిగే మోటారు పనితీరు గురించి స్థానిక రైతులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ధోన రామేశ్వర స్వామి రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రం నిర్వహణ దారులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకుని ఉత్పత్తి సంఘాలుగా రైతులు ఏర్పడి ముందుకు వస్తే లాభసాటి వ్యవసా యం చేసేందుకు చక్కటి అవకాశాలు ఉన్నాయన్నారు. 75 శాతం సబ్సిడితో కలెక్షన్ సెంటర్ల వంటి నిర్మాణాలకు సహాయారం అందిస్తామన్నారు. రైతులు ఉత్పత్తి దారుల సంఘాలుగా ఏర్పడేలా చైతన్యపరిచారని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, ఏపి ఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యాన అధికారి రఘునాథరెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, శింగనమల ఎంపిడిఓ నిర్మలా కుమారి, బుక్కరాయ సముద్రం ఎంపిడిఓ తేజోత్స్న, శింగనమల ఎంఇఓ నరసింహరాజు, మండల ప్రత్యేక అధికారి ఉమా శంకరమ్మ, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, ఈఓఆర్డి శివనారాయణరెడ్డి, హెచ్ఓ శైలజా, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, విఆర్ఓ ఎరితాత, వైఎస్ఆర్‌సిపి నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, మల్లికార్జున నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఈకెవైసి అనుసంధానం గురించి పెన్షనర్లు ఆందోళన పడవద్దు

అనంతపురం కల్చరల్, జనవరి 19 ప్రభాతవార్త

జిల్లాలోని చాలా మంది పెన్షనర్స్ హెర్బ్ ఇకెవైసి గురించి తెలియక, కొంత మంది మొబైల్‌లో హెర్బ్ ఆప్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రయత్నం చేసినప్పుడు కొన్ని సందేహాలు రావడం, అలాగే గడువు తేది ఈ నెల 20 తేది అని తదితర అంశాలతో ఆందోళన చెందుతూ జిల్లా పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాల యంనకు రావడం, జిల్లా నలుమూలల నుంచి, తర రాష్ట్రాలలో/ విదేశాల్లో ఉన్న పెన్షనర్స్ నుంచి ఫోన్ కాల్స్ రావడం నేపథ్యంలో డిటిఓని కలిసి ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, పెన్షనర్స్ ఆందోళనను తెలియ జేయడమైందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్పలు తెలియజేశారు.

టిడిఓతో మాట్లాడుతున్న పెన్షనర్స్ అసోషియేషన్ నేతలు

ఖాద్రీషున్ని దర్శించుకున్న మంత్రి రోజా, జడ్పి చైర్మన్

కదిరి టౌన్, జనవరి 19 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామిని గురువారం రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె రోజా దర్శించుకున్నారు. మంత్రి రోజాకు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, పాలక మండలి చైర్మన్ గోపాల కృష్ణతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీదేవి భూదేవి సమేత ఖాద్రీషునికి మంత్రి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆమెకు స్వామివారి శేష వస్త్రంతోపాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టత, శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి విశిష్టతను బ్రహ్మోత్సవాల నిర్వహణ, తెప్పోత్సవం, పారువేట ఉత్సవాల గురించి మంత్రికి వివరించారు. దేశంలోనే నరసింహస్వామి ఆలయానికి ఓ ప్రత్యేకత ఉందని ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వివరించారు. మంత్రి వెంట జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు మాల గుండ్ల శంకర్ నారాయణ, సిద్దారెడ్డి, ఆర్డిఓ రాఘవేంద్ర, తహశీల్దారు నట రాజు రావులు ఉన్నారు.

ఖాద్రీషున్ని దర్శించుకుంటున్న పర్యటనక శాఖ మంత్రి రోజా

ఫెర్రర్ విగ్రహ ఏరాపటుకు 16నే పనులు ప్రారంభమయ్యాయి

- వివాదాలు రాజేసి కలహాలు సృష్టించడమే ప్రభాకర్‌చౌదరి నైజం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటి, జనవరి 19 ప్రభాతవార్త

రోడ్డు విస్తరణలో తొలగించిన ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ విగ్రహపున:ప్రతిష్టకు ఈ నెల 16నే పనులు ప్రారంభమయ్యాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీలో గురువారం సాయంత్రం స్థానిక సర్పంచు ఆశాబితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నగరంలో విగ్రహ ఏర్పాటుపై మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి చేస్తున్న వివాదంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. అనంతపురం నగరంలో జరుగుతున్న నాలుగు వరుసల రహదారుల విస్తరణ పనులను జాతీయ రోడ్డు నిబంధనల మేరకు విగ్రహాలను తొలగించడం జరిగిందన్నారు. ఇప్పటికే తొలగించిన విగ్రహాలను పున: ప్రతిష్టపై అధికారులతో చర్చించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కలెక్టరేట్ ఎదుట ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు ఫెర్రర్ విగ్రహ ఏర్పాటు గురించి ఫెర్రర్ కుటుంబీకులతో చర్చించి వారు సూచించిన ప్రాంతంలోనే విగ్రహ ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందన్నారు. ఫెర్రర్ అంటే మా కుటుంబానికే కాక ప్రజలందరికీ ఎంతో ఆత్మీయుడని వాటిపై కూడా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి రాజకీయాలు చేయడం తగదన్నారు. విగ్రహ ఏర్పాటు చేస్తు న్నారని తెలిసే వాటిపై వివాదం సృష్టించి తాను ఏర్పాటు చేయిం చానని చెప్పుకునే ప్రయత్నంచే స్తున్నారన్నారు. ప్రజా సంఘాల నేతలు కుల సంఘాల నాయకులు ప్రభాకర్‌చౌదరి చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచిం చారు. ఐదేళ్లు టీడీపీ పాలనలో నగరా భివృద్ధిని పూర్తిగా విస్మ రించి నాటిపా లకులు డివైడ్ అయి డివైడర్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. నేడు నగరంలో జరుగు తున్న అభివృద్ధితో ఉనికి కోసమే ప్రభాకర్ చౌదరి పాకులాడు తున్నారని ఆయన ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అనంత పురం రూరల్ ఎంపిడిఓ బాబాఫకృద్దీన్, కార్పోరేటర్ సైపుల్లా బేగ్, నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, హుస్సేన్, కొర్రపాడు హుస్సేన్‌పీరా, డైరెక్టర్ శ్రీనివాసులు, డీలర్ చెన్నారెడ్డి, పసలూరు ఓబులేసు, జావిద్, మహిళా నేతలు కృష్ణవేణి, భారతి, పంచాయితీకార్దయర్శిలు ముత్యాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అడుగడుగునా అప్యాయ పలకరింపు

- గడపగడపకు మన ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డికి ఘన స్వాగతం

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు మండలం గంగులకుంటగ్రామంలో గురువారం నిర్వహించిన గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తిప్రకాష్‌రెడ్డిని అడుగడుగునా అప్యాయంగా పలకరించారు. అధికారులు, సచివలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకు లు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే మూడేళ్లలో ప్రభుత్వం వల్ల కలిగిన లబ్దిని వివరించారు. లబ్ది పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఏ ప్రభుత్వ ంలోనైనామూడేళ్లలో ఒక్కొ కుటుంబానికి లక్షలాదిరూపాయలు మీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా, అని ఎమ్మెల్యే అడిగారు. ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారా తల్లీ అని అడిగారు స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు. పార్టీలు, కులాలు, మతాలు అనేది చూడకుండా అందరికీ మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీ ఆశీస్సులు కావాలి తల్లి అంటూ కోరారు.

లబ్దిదారులకు అందిన సంక్షేమ పథకాలు వివరిస్తున్న దృశ్యం

మంత్రికి తేనేటి విందును ఏర్పాటు చేసిన కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మంత్రి రోజాకు పుష్పగుచ్చం అందజేస్తున్న ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి

కదిరి, జనవరి 19 ప్రభాతవార్త

గాండ్లపెంట మండలం కటారుపల్లిలో ఏపి ప్రభుత్వం యోగి వేమన జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజాకు గురువారం కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి తేనేటి విందును ఏర్పాటు చేశారు. మంత్రితోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మకు విందును ఏర్పాటుచేసి పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతోసత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డికి విశేషమైన ప్రజాధరణ ఉందని వైసీపీ శ్రేణులు తనకు ఎంతో అభిమానంగా పలకరించి ఘన స్వాగతం పలకడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.

పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పని చేయండి

- ఏపిఎస్పీ టు ఏఆర్ కన్వర్షన్ అయిన కానిస్టేబుళ్లకు ఎస్పీ సూచన

అనంతపురం క్రైం, జనవరి 18 ప్రభాతవార్త

పోలీసు శాఖ ప్రతిష్ట పెంపొందేలా క్రమశిక్షణతో పని చేయాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప సూచించారు. 2005 బ్యాచ్‌కు చెందిన ఏపిఎస్పీ నుంచి ఏఆర్ కన్వర్షన్ అయిన ఏడుగురు ఏపిఎస్పీ కానిస్టేబుళ్లు జిల్లాఎస్పీని గురువారం కలిశారు. ఎస్పీకి కృతజ్ఞథలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్‌లు పాల్గొన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్చం అందజేస్తున్న కానిస్టేబుళ్లు

రహదారి భద్రతా వారోత్సవాలు ప్రజల్లోకి వెళ్లాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. ముఖ్యంగ యువతను లక్ష్యంగా చేసుకుని పాఠశాలలు, కళాశాలల్లో అవగా హన కార్యక్రమాలు